


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

నిజామాబాద్
కామారెడ్డి



శనివారం 6 సెప్టెంబర్ 2025 7 పేజీలు


# బై బై గణేషా..

## - భక్తి శ్రద్ధలతో వినాయకుల శోభయాత్ర
## - పోలీసుల భారీ బందోబస్తు



సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి

గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని తొమ్మిది రోజుల పాటు భక్తులతో పూజలందుకొన్న గణనాథులు చివరి రోజు భక్తి శ్రద్ధలతో పూజలు చేసి, వాహనాల్లో నిలిపి మండపాల వద్ద నుండి గణపతి బొప్పా మోరియా అంటూ భారీగా శోభ యాత్ర నిర్వహించి, డప్పు చప్పుళ్ళు, డిజే సౌండ్స్ మధ్య నృత్యాలు చేస్తూ సాగనంపుతూ నిమజ్జనం చేశారు. గణనాథుల నిమజ్జనం కోసం అధికారులు ప్రత్యేక ఏర్పాట్లను చేశారు. (వివరాలు లోపలి పేజీల్లో)







### కోటి మంది మహిళలను
## కోటీశ్వరులుగా చేయడమే ప్రభుత్వ లక్ష్యం

- ద్వాక్రా మహిళలు సిండికేట్ అయి వ్యాపారం చేయాలి
- మహిళలు సోలార్ ప్లాంట్ పెట్టుకుని విద్యుత్ శక్తి ఉత్పత్తి చేసి ప్రభుత్వానికి అద్దెకు ఇవ్వాలి
- కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ
- నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి

2లో

సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:






### గణేష్ నిమజ్జన శోభాయాత్రకు
## భారీ పోలీసు బందోబస్తు

2లో

- నిఘా నీడలో కామారెడ్డి
- ప్రశాంత వాతావరణంలో గణేష్ నిమజ్జనం జరగాలి
- జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర

సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి



# కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయడమే ప్రభుత్వ లక్ష్యం

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్రంలో 20 వేల కోట్ల రూపాయలు బ్యాంకు రుణాలు తీసుకొని,సున్నా వడ్డీ తో లక్షలకోట్లు ఐదు సంవత్సరల్లో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయడమే ప్రభుత్వ లక్ష్మమని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి అన్నారు. నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మీ షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళను ఉద్దేశించి మాట్లాడుతూ నియోజకవర్గంలోని వివిధ మండలలకు సంబంధించిన 200 కల్యాణ లక్ష్మీ, షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేయడం జరిగిందని రూరల్ ఎమ్మెల్యే పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే మహిళలకు పెద్దపీట వేసిందని అన్నారు. ప్రతి సంక్షేమ పథకాలు మహిళలకే ఇస్తున్నామని, ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు, ఐకెపి ద్వారా మహిళలకు వడ్డీ లేని రుణాలు, ఇందిరమ్మ ఇల్లు,రేషన్ కార్డులు, వంటి సంక్షేమ పథకాలు మహిళకే ఇస్తున్నామని అన్నారు.



డ్వాక్రా గ్రూపుల్లో 60 సంవత్సరాలు దాటిన తర్వాత మహిళను తీసేసేవారు. ఇప్పుడు 60 సంవత్సరాలు దాటిన మహిళలకు కూడా రుణా లు ఇస్తున్నామని అన్నారు. కొత్త గ్రూపులో కూడా మహిళలు చేరి రుణాలు తీసుకోవచ్చని అన్నారు. ఇంద్రమ్మ ఇల్లు కట్టుకున్న వారికి డబ్బులు లేకపోతే డ్వాక్రా గ్రూపుల ద్వారా లక్ష రూపా యలు ఇస్తున్నామని, మహిళలు వ్యాపారం చేసుకో వడానికి సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేసుకోవడానికి డ్వాక్రా గ్రూపులో మహిళలు సిండికేట్ అయి సోలార్ ప్లాంట్ ను ఏర్పాటు చేసుకొని విద్యుత్ శక్తిని ఉత్పత్తి చేసి ప్రభుత్వానికి అద్దెకు ఇవ్వాలని అన్నారు. డ్వాక్రా గ్రూపులో మహిళలు సిండికేట్ అయిన తర్వాత బస్సులను కొని, ఆర్టీసీకి అద్దెకు ఇవ్వచ్చని అన్నారు. త్వరలో మహిళా మాటలను ఏర్పాటు చేస్తున్నామని, హైదరాబాదులో హైటెక్ సిటీలో ఉన్న శిల్పారామంలో వద్ద మూడు ఎకరాల భూమిని ఏర్పాటుచేసి తెలంగాణ వంటలను తయారుచేసి అమ్ముకోవచ్చని అన్నారు. నియోజకవర్గంలో ఉన్న గ్రామాల్లోని మహిళలు మునుముందు ఆలోచించి కాంగ్రెస్ పార్టీని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ ముప్పగంగారెడ్డి, డిచ్పల్లి, ఇందల్వాయి, జక్రాన్ పల్లి, సిరికొండ, మోపాల్, నిజామాబాద్ రూరల్, ధర్పల్లి మండలాల తహసిల్దార్లు, రెవెన్యూ సిబ్బంది, ఐసిడిఎంఎస్ చైర్మన్ తార చందు నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పోలసాని శ్రీనివాస్, డిచ్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అమృతపూర్ గంగాధర, నిజామా బాద్ రూరల్ యూత్ నాయకులు ఉమ్మాజీ నరేష్, ఇందల్వాయి మండల అధ్యక్షులు నవీన్ గౌడ్, మోపాల్ మండల అధ్యక్షులు సాయ రెడ్డి, జక్రాన్ పల్లి అధ్యక్షులు చిన్నారెడ్డి, ధర్పల్లి మండల అధ్యక్షులు బాల్రాజ్, నిజామాబాద్ రూరల్ మండల అధ్యక్షులు ఎల్లయ్య, ఖానాపూర్ డివిజన్ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్, గ్రామ శాఖ అధ్యక్షులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జన శోభాయాత్రకు భారీ పోలీసు బందోబస్తు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి** గణేష్ నిమజ్జన శోభాయాత్ర సాఫీగా, ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర తెలిపారు. నిఘా నీడలో కామారెడ్డి, గణేష్ నిమజ్జన శోభాయాత్ర వెళ్ళే మార్గంలో 2 డ్రోన్లు, అదనంగా 120 సిసి కెమెరాలతో ప్రత్యేక నిఘా తోకామారెడ్డి పట్టణంలోని గణేష్ శోభాయాత్ర కోసం 300 మంది పోలీసులతో పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు.గణేష్ బందోబస్తుసుద్దేశించి అధికారులకు, సిబ్బందికి దిశా నిర్దేశం చేసిన జిల్లా ఎస్పీ యం, రాజేష్ చంద్ర కామారెడ్డి పట్టణంలో గణేష్ నిమజ్జన శోభాయాత్రలు శాంతియుతంగా, సురక్షితంగా జరగడానికి జిల్లా పోలీసు శాఖ ద్వారా అన్ని విధాలుగా ఏర్పాట్లు ఇప్పటికే పూర్తయ్యాయని జిల్లా ఎస్పీ తెలిపారు. కామారెడ్డి పట్టణంలో జరిగే గణేష్ శోభాయాత్ర కోసం సుమారు 300 మంది పోలీసు అధికారులు, సిబ్బంది నియమించబడి,120 సిసి కెమెరాలను, 2 డ్రోన్ కెమెరాలను ఏర్పాటు చేసి పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. గణేష్ శోభాయాత్రలో పాల్గొనే భక్తుల భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ రూట్ మ్యాప్ ప్రకారం శోభాయాత్ర సాఫీగా కొనసాగే విధంగా చూడాలన్నారు.శోభాయాత్ర మార్గాల్లో ఎలాంటి అవాంతరాలు లేకుండా బారికేడింగ్, ట్రాఫిక్ డైవర్షన్ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లోనూ పోలీసు విభాగం తరపున బలమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు ఎస్పీ తెలిపారు. ముఖ్యంగా కామారెడ్డి పట్టణంలో ముఖ్య రహదారులపై ట్రాఫిక్ డైవర్షన్లు అమలు చేస్తూ, ప్రత్యేక పోలీసు బృందాలను నియమించినట్లు పేర్కొన్నారు.శాంతి భద్రతలకు భంగం కలిగించే ఎటువంటి సంఘటనలు జరగకుండా సమన్వయంతో, ఓపికతో ముందుకు సాగాలని సూచించారు.గణేష్ శోభాయాత్ర రూట్ను పరిశీలించి, అవసరమైన సూచనలు సలహాలు ఇచ్చారు. ముఖ్యంగా జనసంచారం ఎక్కువగా ఉండే ప్రదేశాలు, నిమజ్జన ఘాట్లు, ట్రాఫిక్ జంక్షన్ల వద్ద అదనపు బందోబస్తు అమలు చేయాలని ఆదేశించారు.బందోబస్తు విధులు నిర్వహించుటకు మేము, మా సిబ్బంది, సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ముఖ్యంగా "ఇటీవల వరదల వల్ల ప్రజలు ఎదుర్కొన్న కష్టాల నుండి తేరుకుంటున్న ఈ సమయంలో, ఎలాంటి ఇబ్బందులు కలగకుండా గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహిం చుకోవాలి. అని తెలిపారు."ఈ సమావేశంలో జిల్లా అదనపు ఎస్పి (అడ్మిన్) కే. నర్సింహారెడ్డి, కామారెడ్డి ఏఎస్పీ బి. చైతన్య రెడ్డి, ఎల్లారెడ్డి డిఎస్పి ఎస్. శ్రీనివాసరావు,, ఇన్స్పెక్టర్లు, ఆర్ఐలు, ఎస్ఐ, ఆర్ఎస్ఐలు పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నిమజ్జన ఏర్పాట్లు పూర్తి.. భక్తులు పోలీసులకు సహకరించాలి

### - సిపి సాయి చైతన్య..



**సూర్య- నవీపేట్** యంచ శివారులోని గోదావరి నది వంతెన వద్ద వినాయక విగ్రహాల నిమజ్జన ఏర్పాట్లను సిపి సాయి చైతన్య గురువారం అర్ధరాత్రి పరిశీలించారు. వంతెన వద్ద రోడ్డుకు ఇరువైపులా బారి కేడ్లు, జనరేటర్, విద్యుత్ దీపాలు, తాగునీటి వసతి, వైద్య శిబిరం, క్రేన్లు, గజ ఈతగాళ్ళు, పాటు బోటు ఏర్పాట్లతో పాటు భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. స్థానిక పోలీసులు వంతెన వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు. ఆయన మాట్లాడుతూ. వినాయక నిమజ్జన ఉత్సవాలు శాంతియుతంగా, భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని సూచించారు. నిమజ్జనం సందర్భంగా ట్రాఫిక్ నియంత్రణ, భద్రతపరమైన అన్ని చర్యలు తీసుకున్నామని తెలిపారు. వినాయక భక్తులు పోలీసులకు సహకరించాలని, అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100 కు లేదా సమీప పోలీసులను సంప్రదించాలని సూచించారు. పవిత్ర వేడుకలను సురక్షితంగా, శాంతియుతంగా నిర్వహించేందుకు సహకరించాలని తెలిపారు.



## పేద వర్గాలకు ప్రయోజనం

**సూర్య ,భీమ్‌గల్:** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వం లోని కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ ని తగ్గించడం ద్వారా పేద, మధ్యతరగతి వర్గాల ప్రజలకు ప్రయోజనం కలుగుతుందని మండల బీజేపీ పార్టీ అధ్యక్షులు ఆరే రవీందర్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ తగ్గింపు చేసిన సందర్భంగా శుక్రవారం బీజేపీ ఆధ్వర్యంలో బాబాపూర్ గ్రామంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. జీఎస్టీ తగ్గింపుతో నిత్యావసర వస్తువుల ధరలు తగ్గుతాయని పేర్కొన్నారు. జీఎస్టీ తగ్గింపుతో భారత ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని, బీజేపీ పార్టీ అన్ని వర్గాల ప్రజలకు మేలు చేస్తోందని జీఎస్టీ తగ్గింపు తో రుజువు అయ్యిందన్నారు. జీఎస్టీ తగ్గించిన కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాని నరేంద్ర మోడీ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో మండల ఉపాధ్యక్షులు ఒరగంటి కిషన్, బిర్రు రామకృష్ణ, తోట గంగాధర్, కొట్టాల అశోక్, శెట్టి ప్రేమ్ చంద్, యోగేశ్వర్ నర్సయ్య, హకీమ్, వెంకటేష్, సంధ్య రాజు, తక్కురి అంజయ్య, నాగుల భూమన్న, మచ్చ గంగాధర్, అన్వేష్, తోట రమేష్, మారుతి, ప్రదీప్, రవి, అశోక్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



# నియోజకవర్గ ప్రజలను చల్లగా చూడాలి

### - ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు

**సూర్య నిజాంసాగర్** – జుక్కల్ నియోజకవర్గం లోని అన్ని గ్రామాల ప్రజలను చల్లగా చూడాలని గణపతి దేవుణ్ణి కోరుకున్నట్లు జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు తెలిపారు . శుక్రవారం మద్నూర్ మండల కేంద్రంలో జరిగిన గణేష్ ఉత్సవాల్లో ఆయన పాల్గొన్నారు.గణేష్ ఉత్సవాల సందర్భంగా మద్నూర్ మండల కేంద్రంలోని కుమార్ గణేష్ మండల్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన గణపతిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జుక్కల్ నియోజకవర్గం లోని ప్రజలందరూ సుఖ సంతోషా లతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, పాడి పంటలు సమృద్ధిగా పండాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని గణపతి దేవుణ్ణి కోరుకున్నట్లు ఆయన తెలిపారు.అనంతరం భక్తుల కోసం ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు ఎమ్మెల్యే స్వయంగా అన్న ప్రసాదాలు వడ్డించారు.అనంతరం భక్తులతో కలిసి ఆయన భోజనం చేశారు. గణేష్ మండలి సభ్యులు ఎమ్మెల్యే కు శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో గణేష్ మండలి సభ్యులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## హిందూ పండుగలపై ఆంక్షలు ఎత్తివేయాలి

### - అర్బన్ ఎమ్మెల్యే

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:** రుద్రూర్ లోని సర్వజనిక్ గణేష్ మండలి 75 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహించిన హోమం %d% పూజ కార్యక్రమానికి



ముఖ్యఅతిథిగా ఇందూర్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారా యణ పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు 75 సంవత్సరాలుగా హిందువుల ఐక్యతకు చిహ్నంగా నిలుస్తున్న రుద్రూర్ సర్వజనిక్ గణేష్ మండలిని వారిని అభినందించారు.కుల, జాతీ వైషమ్యాలు లేకుండా హిందువులు ఏకం అవ్వాలని ఆశించిన బలగంగాధర్ తిలక్, ఛత్రపతి శివాజీల కల సాకారం చేయాల్సిన బాధ్యత యువతపై ఉందని గుర్తుచేశారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హిందువుల పట్ల చిన్నచూపు చూస్తుందని ధ్వజమెత్తారు, హిందూ పండుగలు వస్తే రాష్ట్రంలో ఆంక్షలు పెట్టడం సరైన పద్ధతి కాదని అన్నారు.తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఆంక్షలు ఎత్తివేసి పరిమితికి లోబడిన సౌండ్ సిస్టంకు అనుమతి ఇవ్వాలని అలాగే ప్రశాంత వాతావరణంలో జరిగే శోభాయాత్రలకు సహకరించాలని విజ్ఞప్తి చేసారు.హిందువుల ఐక్యత ఈ తొమ్మిది రోజులే కాకుండా భవిష్యత్ లో హిందూ సమాజానికి, హిందూ ధర్మానికి ఎటువంటి ఆపద వచ్చిన హిందువులంత ఐక్యతతో జాయించాలి అన్నారు.అనంతరం పలు మండపాలలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులతో కలిసి భోజనం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆగమయ్య గురుస్వామి,ధన్ పాల్ శ్రీనివాస్, పార్శి రాజు, ఎంసాని రవి, చెన్న గంగరత్నం, లఖిశెట్టి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## హైకోర్ట్ జడ్జి కి సర్వ సమాజ్ కమిటీ సన్మానం



**సూర్య భీమ్‌గల్** హైకోర్ట్ జడ్జి గా బాధ్యతలు స్వీకరించి మొట్ట మొదటి సారి భీమ్‌గల్ కు వచ్చిన గాడి ప్రవీణ్ కుమార్ కు సర్వసమాజ్ ఆధ్వర్యంలో సన్మానం నిర్వహించారు.భీమ్‌గల్ కు చెందిన గాడి ప్రవీణ్ రావు హైకోర్ట్ జడ్జి గా బాధ్యత లు తీసుకోవడం భీమ్‌గల్ ప్రాంతానికి గర్వకారణమని సర్వసమాజ్ కమిటీ అధ్యక్షులు నీలం రవి అన్నారు.గొప్ప వ్యక్తులు భీమ్‌గల్ ప్రాంతానికి చెందిన వారు కావడం ఈ ప్రాంతం అదృష్టం అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా హైకోర్ట్ జడ్జి ని పూలమాల, శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో సర్వసమాజ్ ఉపాధ్యక్షులు బర్ల గంగా మోహన్, క్యాషర్ కాపు కుమ్మరి హరీష్, సభ్యులు జలంధర్, కుమ్మరి నర్సయ్య, కమిటీ సభ్యులు, అభిమానులు తదితరులు ఉన్నారు.

# ఘనంగా సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి

**సూర్య కామారెడ్డి టౌన్**



కామారెడ్డి పట్టణ కేంద్రంలోని లిటిల్ స్కాలర్ హైస్కూల్లో సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని పురస్కరించుకొని ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్ర జ్ఞానేశ్వర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని తెలంగాణ ముదిరాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ పున్న రాజేశ్వర్ ఆధ్వర్యంలో లిటిల్ స్కాలర్స్ హైస్కూల్లో ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ బొర్రా జ్ఞానేశ్వర్ గారు హాజరయ్యారు. సర్వేపల్లి రాధాకృష్ణ గారు భారతదేశానికి రెండవ రాష్ట్రపతిగా, మొదటి ఉప రాష్ట్రపతిగా, రాజకీయ వేత్తగా తత్వవేత్తగా ఎన్నో సేవలు అందించారు. దేశ సమాజ నిర్మాతలు ఉపాధ్యాయులే. ఉపాధ్యాయులు మీ సేవలు ఉన్నతమైనవి విద్యార్థులను తీర్చిదిద్దాలని ఆయన కోరారు. కామారెడ్డి జిల్లాలోని ఉపాధ్యాయులకు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు అందజేశారు. ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు నర్సిములు, స్వామి, శోభారాణి, జమున, అనిల్ ,సుజాత ప్రవీణ్ ,శ్రీధర్, రాజు, రవి, జ్యోతి శ్రీ, యాదగిరి, శైలజ, రేఖ, కృష్ణ ప్రసాద్, రాజయ్య.కామారెడ్డి జిల్లాకామారెడ్డి పట్టణ కేంద్రంలోని లిటిల్ స్కాలర్ హైస్కూల్లో సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని పురస్కరించుకొని ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్ర జ్ఞానేశ్వర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని తెలంగాణ ముదిరాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ పున్న రాజేశ్వర్ ఆధ్వర్యంలో లిటిల్ స్కాలర్స్ హైస్కూల్లో ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ బొర్రా జ్ఞానేశ్వర్ గారు హాజరయ్యారు. సర్వేపల్లి రాధాకృష్ణ గారు భారతదేశానికి రెండవ రాష్ట్ర పతిగా, మొదటి ఉప రాష్ట్రపతిగా, రాజకీయ వేత్తగా తత్వవేత్తగా ఎన్నో సేవలు అందించారు. దేశ సమాజ నిర్మాతలు ఉపాధ్యాయులే. ఉపాధ్యా యులు మీ సేవలు ఉన్నత మైనవి విద్యార్థులను తీర్చిదిద్దాలని ఆయన కోరారు. కామా రెడ్డి జిల్లాలోని ఉపాధ్యాయులకు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు అందజేశారు. ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు నర్సిములు, స్వామి, శోభారాణి, జమున, అనిల్ ,సుజాత ప్రవీణ్ ,శ్రీధర్, రాజు, రవి, జ్యోతి శ్రీ, యాదగిరి, శైలజ, రేఖ, కృష్ణ ప్రసాద్, రాజయ్య.ఈ కార్యక్ర మంలో శ్రీ బొర్రా జ్ఞానేశ్వర్, పున్న రాజేశ్వర్, గజ్జల బిక్షపతి, నంద రమేష్, సజ్జన రమేష్, కరాటే రమేష్, దేవుని సూర్యప్రసాద్, మహేష్ తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్ర ఉత్తమ పురస్కారాల్లో నిజామాబాద్ వాసులు ఎంపిక

**సూర్య మోపాల్**

రాష్ట్ర ప్రభుత్వం ఏటా సెప్టెంబర్ 5న ఉపాధ్యాయులకు ఇచ్చే పురస్కారాలకు నిజామాబాద్ జిల్లా నుంచి ఇద్దరు ఎంపికయ్యారు. బోర్గం (పీ) జెడ్పిఎచ్ఎస్ ప్రాఫనోపాధ్యాయుడు చిన్నోళ్ల శంకర్, కంజర జెడ్పిఎచ్ఎస్ నుంచి గణితం ఉపాద్యాయుడు రఘవపురం గోపాలకృష్ణ ప్రభుత్వం ప్రకటించింది. బోర్గం (పీ) జెడ్పిఎచ్ఎస్ ప్రధానోపాధ్యాయుడు చిన్నోళ్ల శంకర్ క్రమశిక్షణ, నిజాయితీ నిబద్ధతకు మారు పేరుగా నిలిచారు. నిజామాబాద్ జిల్లా నంది పేట్ మండలం, మహంతం స్వా స్థలం కాగా రామన్నపేట, పెర్కిట్, ఎర్గట్ల, ఏడపల్లి, హెూన్నాజి పేట్ జెడ్పిఎచ్ఎస్ లో పనిచేసారు. పురస్కారానికి ఎంపికవ్వడం పై హర్షం వ్యక్తం చేసారు. కంజర జెడ్పిఎచ్ఎస్ గణిత ఉపాధ్యాయుడు రాఘవపురం గోపాల కృష్ణ కళా అదారిత విద్యను పొత్సహించారు. భోదన్ కు చెందిన ఆయన తుర్క పల్లి, గాలిపూర్, దర్పల్లి, ఎల్లారెడ్డిపల్లి, మల్కాపూర్ (ఎం) పాఠశాలల్లో పనిచేసారు.

## అంబేద్కర్ విగ్రహం చూపుడు వేలు ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి

**సూర్య బాన్సువాడ రూరల్**



బాన్సువాడ మండలం ఇబ్రహీంపేట్ గ్రామంలో గుర్తుతెలియని దుండగులు గురువారం రాత్రి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం చూపుడు వేలిని ధ్వంసం చేశారు. ఈ ఘటనపై గ్రామ మాల మహానాడు కమిటీ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. బాన్సువాడ డివిజన్ ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం నాయ కులకుసమాచారం అందజేశారు.బాన్సువాడ ఆర్ఎంబి గెస్ట్ హౌస్‌లో సమావేశ మై సంఘ నాయకులు ఈ విషయంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.సిఐ అశోక్ కు వినతిపత్రం అందజేసి, విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను గుర్తించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అనంతరం డిఎస్పీని కూడా కలిసి ఇలాంటి సంఘటనలు పునరా వృతం కాకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. బాన్సువాడ మండలం లో ఇప్పటివరకు ఇలాంటి సంఘటన జరగలేదనీ, చాలా దురదృష్టకరం మన్నారు .విగ్రహాలను ధ్వంసం చేయడం సమాజాన్ని రెచ్చగొట్టే చర్య అని అంబేద్కర్ సంఘం నాయకులు తీవ్రంగా ఖండించారు. కార్యక్రమంలో బంగారు మైసయ్య,దేశాయ్‌పేట్ ప్రశాంత్, మల్లూరు సాయిలు, మన్నె చిన్న సాయిలు, గున్న సాయిలు, డాక్టర్ సాయిలు, పోతురాజు సాయిలు, చెట్లూరు పెద్ద సాయిలు,చెట్లూరు చిన్న సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## నీటిని తొలగించాలి

**సూర్య మోపాల్**

మోపాల్ మండలంలోని కులాస్ పూర్ పల్లె పకృతి వనంలో నిలిచిన వర్షం నీటిని మోటారుతో తొలగించాలని డీపీవో శ్రీనివాసరావు సూచించారు. గ్రామ సందర్శనంలో భాగంగా కులాస్ పూర్ పంచాయతీ కార్యాలయంలో రికార్డులు పరశీలించారు. అనంతరం క్షేత్ర స్థాయిలో పర్యటించారు. ఎంపీవో కిరాణ్ కుమార్, గ్రామ పంచాయతీ కార్యదర్శి హన్మాన్ రాజ్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ దినోత్సవం రోజు రక్తదానం చేసిన ఉపాధ్యయుడు(లెక్చరర్)

**సూర్య కామారెడ్డి టౌన్**




కామారెడ్డి జిల్లాలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స రక్తలేమితో చికిత్స పొందుతున్న కాచాపూర్ గ్రామానికి చెందిన జయ రాములు అనే పేసెంట్ కు అత్యవసరంగా ఓ పాజిటివ్ రక్తం అవసరం కావడంతో వారి కుటుంబ సభ్యులు జిల్లా రక్తదాతల సేవా సమితిలి నీ సంప్రదించడంతో ఒక్క ఫోన్ చేయగానే కామారెడ్డికీ చెందిన RK డిగ్రీ కాలేజ్ లెక్చరర్ లింగం గారి సహకారంతో వారికీ కావాల్సిన ఓ పాజిటివ్ రక్తం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సేవా సమితి నిర్వాహకులు మాట్లాడుతూ ఉపాధ్యాయ దినోత్సవం రోజు రక్తం ఇవ్వడం చాలా సంతోషకరమైన విషయం అని విద్యా నేర్పుతూ విద్యార్థుల జీవితాలు బాగుపరిచే ఉపాధ్యాయులు ఇలా రక్తం ఇస్తూ కూడా పేషెంట్ల కుటుంబాల జీవితాలు బాగుపడేట్టు చేస్తున్నారు అని తెలుపడం జరిగింది.రక్తదాతకు జిల్లా రక్తదాతల సేవా సమితి నిర్వాహకులు బోనగిరి శివకుమార్,ముదాం శ్రీధర్ పటేల్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్ మోహన్ మరియు బ్లడ్ సెంటర్ ప్రతినిధులు పాల్గొన్నారు

## LIC...కీ,.... ఏజెంట్లే మూల స్తంభాలు

**సూర్య కామారెడ్డి టౌన్**



భారతీయ జీవితబీమా సంస్థ ప్రగతికి దేశంలోని దాదాపు 15 లక్షల మంది ఏజెంట్లు మూల స్తంభాలుగా ఉన్నారని, వారి సంక్షేమం కోసం వివిధ పథకాలు అమలు చేస్తున్నట్టు ఎన్ఐఐసీ కామారెడ్డి శాఖ మేనేజర్ ఎస్.కృష్ణమోహన్ అన్నారు. ఎల్ఐసీ బీమా వారోత్సవాల ముగింపు సమావేశంలో 35 ఏళ్లుగా సేవలు అందిస్తున్న సీనియర్ ఏజెంట్ కాసర్ల శంకర్ ను ఘనంగా సన్మానించారు. వారోత్సవాల సందర్భంగా వివిధ అంశాలపై నిర్వహించిన పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. బీమా సఖి మహిళ ఏజెంట్ల నియామకం ద్వారా వారికి ఉపాధికి ప్రతినెల ప్రోత్సాహకంగా మూడేళ్ల పాటు ఉపకారవేతనం అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో పరిపాలనాధికారి శ్రీనివాస్ రావు, అభివృద్ధి అధికారులు, సిబ్బంది, ఏజెంట్లు, లియాఫీ నాయకులు ఎల్.కిషోర్ చంద్ , కే. నారాయణ రావు, ప్రదీప్ జైన్, టి.మోహన్, రాజారెడ్డి, బాలకిషన్ , భగవంత్ రెడ్డి, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## సమైక్య హ్యూమన్ రైట్స్ జిల్లా చైర్మన్ గా పిట్ల రాజశేఖర్ నియామకం

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని లక్ష్మీదేవినిపల్లి గ్రామానికి చెందిన పిట్ల రాజశేఖర్ ను జిల్లా సమైక్య హ్యూమన్ రైట్స్ కమిషన్ చైర్మన్ గా నియమించారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయనకు నియామక పత్రాన్ని జాతీయ చైర్మన్ అందజేశారు. అనంతరం రాజశేఖర్ మాట్లాడుతూ మానవ హక్కుల పరిరక్షణకు తన వంతు కృషి చేస్తానని ఆయన చెప్పారు

## ఘనంగా సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి వేడుకలు

**సూర్య బిక్కనూర్**




మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో శుక్రవారం టీజీవీపి ఆధ్వర్యంలో సర్వేపల్లి రాధాకృష్ణన్ 137 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భం గా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంత రం ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో టీజీవీపి మండల అధ్యక్షుడు దేవుని భరత్ రాజ్, ఉపాధ్యక్షుడు విజయ్, సభ్యులు నితిన్, సాయి తదితరులు పాల్గొన్నారు

## నేడు అనంత పద్మనాభ స్వామి ఆలయంలో చతుర్ధశి వేడుకలు

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్రంలోని అతి ప్రాచీన పుణ్యక్షేత్రం శ్రీఅనంత పద్మనాభ స్వామి ఆలయంలో నేడు శనివారం చతుర్ధశి వేడుకలను నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యుడు గౌరీ శంకర్ తెలిపారు. చతుర్దశి వేడుకల్లో భాగంగా ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు, ఆలయ ప్రాంగణంలో వత్తులు ముట్టించుకునే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ఆలయానికి జిల్లా నుండే కాకుండా వివిధ జిల్లాల నుండి భక్తులు తరలి వస్తారని, వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అల్పాహారంతో పాటు, అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి చతుర్దశి వేడుకలను విజయవంతం చేయాలని ఆయన కోరారు

## మండలంలో కొనసాగుతున్న వైద్య శిబిరాలు

**సూర్య- బిక్కనూర్**



ఇటీవల మండలంలో కురిసిన భారీ వర్షాల వల్ల సీజనల్ వ్యాధుల వ్యాప్తి చెందకుండా ముందు జాగ్రత్త చర్యగా మండల వైద్యాధికారి హేమీమా ఆదేశాల మేరకు మండలంలోని అన్ని గ్రామాలలో ప్రత్యేక వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం మండలంలోని అన్ని గ్రామాలలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి డెంగ్యూ, మలేరియా వ్యాధులు ప్రబలకుండా ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరం ఉన్నవారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. అలాగే వ్యాధులు ప్రబలకుండా పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తీర్ణ అధికారి వెంకటరమణ, ఏఎన్ఎంలు హేమలత, మాధవి, మంజుల, యశోద,శ్యామల ఆయా గ్రామాల ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

## రామన్నపేటలో ఉపాధ్యాయ దినోత్సవం

**సూర్య వేల్పూర్**



రామన్నపేట గ్రామంలో ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా దేశానికి మొట్టమొదటి ఉపాధ్యాయురాలు గా ఎంతోమందిని విద్యావంతులుగా చేసిన సావిత్రమ్మ చిత్రపటానికి పూలమాల లేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో గ్రామ ఏ వై ఎస్ ప్రధాన కార్యదర్శి డి బాబురావు, సలహాదారులు నవీన్ చింటూ పాల్గొన్నారు.

# వరద బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలి

## - కార్యవర్గ సభ్యులు మోహన్ రెడ్డి

**సూర్య- నవీపేట్**

ఎగువ ప్రాంతంలో కురిసిన భారీ వర్షాలు వరదల వల్ల నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డీ మోహన్ రెడ్డి డిమాండ్ చేశారు.ఎగువ ప్రాంతంలో కురిసిన భారీ వర్షాల వల్ల వరద ముంపుకు గురైన గోదావరి పరివాహక ప్రాంతాలైన నాళేశ్వర్, బినోల, కోస్లి గ్రామాలలో శుక్రవారం పర్యటించి ముంపుకు గురైన పంట పొలాలను, కొట్టుకపోయిన రహదారులను ఆయన పరిశీలించారు. ప్రభుత్వం వెంటనే నష్టాన్ని అంచన వేసి బాధిత రైతులకు నష్టపరిహారం అందజేసి, రహదారులు మరమ్మత్తులు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం నాళేశ్వర్, బినోల గ్రామాలలో ఎంపీ నిధుల ద్వారా మంజూరైన విశ్వబ్రాహ్మణ సంఘం, మున్నూరు కాపు రేకుల షెడ్డు నిర్మాణల కొరకు భూమి పూజ చేశారు. నాళేశ్వర్ గ్రామంలో విశ్వబ్రాహ్మణ సంఘం నిర్మాణానికి 3



లక్షల 50 వేలు. బినోల గ్రామంలో మున్నూరు కాపు రేకుల షెడ్డు నిర్మాణానికి 3 లక్షలు మంజూరు చేసిన స్థానిక ఎంపీ అరవింద్ ధర్మపురికి కృతజ్ఞతలు తెలుపుకున్నారు. కోస్లీ గ్రామానికి చెందిన మాజీ వైస్ ఎంపీపీ హరీష్ కోళ్ల ఫారం ముంపుకు గురై సుమారు 9 వేల కోళ్లు వరదల్లో కొట్టుకపోయి నష్టపోవడంతో ఆయనను, కుమారుడు మృతి చెందిన శాఖాపూర్ గ్రామానికి చెందిన బిజెపి కార్యకర్త రవి కుటుంబాలను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.భారీ వర్షాలు వరదల వల్ల ముంపుకు గురైన పంటలను, వరదలు కొట్టుకుపోయిన రహదారులు, విద్యుత్ స్తంభాలను ప్రభుత్వ అధికారులతో అంచనా వేయించి ప్రత్యేక నిధులు మంజూరు చేసి నష్టపరిహారం అందజేయాలని. రహదారులు, విద్యుత్తుకు సంబంధించి మరమ్మత్తులు చేయాలని డిమాండ్ చేశారు. వరద ప్రాంతాలలో అంటు వ్యాధులు ప్రబలకుండా ప్రభుత్వ అధికారులు పారిశుద్ధ్యం మెరుగుదలకు తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు ద్యాగ సరీన్, జిల్లా కార్యదర్శి మైస రాద, జిల్లా సోషల్ మీడియా ఇన్చార్జి శ్రీధర్, జిల్లా ఐటి సెల్ ఇంచార్జ్ శ్రీకాంత్, మండల ప్రధాన కార్యదర్శులు రాజేందర్ గౌడ్, భూషణ్, ఎస్టీ సెల్ నాయకులు వీరేందర్, ఆనంద్, గంగోని లక్ష్మణ్, మల్లెపూల గంగాధర్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

**సూర్య వేల్పూర్**

బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ ఏలేటి మల్లికార్జున్ రెడ్డి ఆదేశానుసారం వేల్పూర్ మండల కేంద్రంలోని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించినట్లు వేల్పూర్ మండల బిజెపి అధ్యక్షులు బేల్దారి నవీన్ తెలిపారు.నిన్న జరిగిన పార్లమెంట్ సమావేశంలో కేంద్ర మంత్రి నిర్మల సీతారామన్ ,నరేంద్ర మోడీ ప్రభుత్వం పేద మధ్య తరగతి ప్రజలకు పెద్ద ఎత్తున పన్నులు తగ్గించినందుకు ఈ కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. అనంతరం బిజెపి వేల్పూర్ మండల అధ్యక్షుడు బేల్దారి నవీన్ మాట్లాడుతూ.నరేంద్ర మోడీ ప్రభుత్వం రహదారులు మౌలిక వసతులు కల్పించడం, దీర్ఘకాలిక దృష్టితో ఉపాధి కల్పన



చేయడం, 80 కోట్ల మందికి కరోనా నుంచి ఉచిత రేషన్ ఇవ్వడం ,ఒక్కో రాష్ట్రంలో రైల్వేలు హైవేలు.. వేర్ హౌస్ లు. ఇంటర్నెట్ కనెక్టివిటీ, కాలేజీలు,ఎయిర్పోర్టు,ఆయుధాలు, ఎగుమతులు, ఫోరెక్స్ నిల్వలు, ఇలా ప్రపంచంలోనే అగ్రగామిగా నిలదొక్కుకుంటున్న భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం ప్రజల పక్షాన ఉన్నందున బిజెపి పేదల పక్షాన ఎప్పుడూ ఉంటుందన్నారు. నీతి ఆయోగ్ సమావేశంలో మన రాష్ట్రం నుండి పాల్గొన్న భట్టి విక్రమార్క జిఎస్టి స్లాబుల్ తగ్గించదు అని అన్నారు అని అయినప్పటికీని ప్రభుత్వం పేద మధ్య తరగతీ పక్షం అని వేల్పూరు మండల అధ్యక్షుడు బేల్దారి నవీన్ కొనియాడారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నోముల నర్సారెడ్డి బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు నేరెళ్ల శ్రీధర్ గౌడ్ మండల ఉపాధ్యక్షులు జిల్లా ప్రవీణ్, కోమనపల్లి లింగన్న, మండల కార్యదర్శిలు రాకేష్ , సాగర్, యాల రమేష్ ,బాసెట్టి గంగాధర్, కృష్ణారెడ్డి, కోమన్ పల్లి రమేష్, ధనుష్,చిట్టిమ రాజు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజాపంథా నుండి సిపిఐలో చేరిన నాయకులు,, డివిజన్ కార్యదర్శి బాల్ రాజ్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**




కామారెడ్డి జిల్లా లింగంపేట మండలంలోని మోతే గ్రామంలో ప్రజా పంథా పార్టీ నుండి సిపిఐ పార్టీలో చేరిన ప్రజాపంథా డివిజన్ కార్యదర్శి బాలరాజు, మరియు పార్టీ కార్యకర్తలు , శుక్రవారం రోజు న మోతే గ్రామంలో సిపిఐ రాష్ట్ర నాయకులు కంజర భూమయ్య వారిని సాధారణ ంగా ఆహ్వానిస్తూ పార్టీలు చేర్చుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి భౌతిక పరిస్థితికి. అనుకూలంగా భారత దేశంలో ఎర్రజెండాలు ఐక్యం కావడానికి మనమంతా కృషి చేయాలని అట్లాగే ప్రజల పక్షాన వారి సమస్యల సాధన కోసం నిలబడి పోరాడాలని అన్నారు. ఈ ప్రాంతంలో సిపిఐ పార్టీ విధానాలకు అనుకూలంగా వివిధ ప్రజా సంఘాల్లో పనిచేస్తామని ఈరోజు చేరిన బాలరాజు మరియు మిగతా కార్యకర్తలు తెలియజేశారు.,ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కార్యదర్శి ఎల్ దశరథ్, పార్టీలో చేరిన వారిని ఉద్దేశించి మాట్లాడుతూ కామారెడ్డి జిల్లాలో సిపిఐ పార్టీ కలిసి వచ్చే వారితో ఐక్య ఉద్యమాలు నిర్వహిస్తాదని కనుక మనమంతా కమ్యూనిస్టు పార్టీ విధానాలకు లోబడి పార్టీ ఆదేశాలతో ప్రజా సమస్యల మీద కలిసి పోరాడుదాం అని మీ అందరికీ సిపిఐ పార్టీ కామారెడ్డి జిల్లా కమిటీ తరఫున విప్లవ స్వాగతం తెలుపుతున్నాం. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు సాయ గౌడ్ ,రాజేశ్వర్ తదితరులు, పాల్గొన్నారు.

## సామాజిక బాధ్యత కలిగిన ఉపాధ్యాయులు ఆదర్శం

### - ఐవిఎఫ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లా కేంద్రంలోని శ్రీ పరంజ్యోతి కల్కి ఆలయంలో జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవిఎఫ్) ఆధ్వర్యంలో శుక్రవారం రోజున ఉపాధ్యాయులుగా సమర్థవంతంగా బాధ్యతలను నిర్వర్తించడమే కాకుండా వేలాదిమందికి సకాలంలో రక్తాన్ని అందజేస్తూ నేటి సమాజంలో ఉపాధ్యాయులు సామాజిక బాధ్యతను కలిగి ఉండే విధంగా ఆదర్శంగా నిలిచిన కామారెడ్డి రక్తదాతల సమూహ ఫౌండర్ డాక్టర్ బాలు,గౌరవాధ్యక్షులు డాక్టర్ వేదప్రకాశ్,అధ్యక్షులు జమీల్ హైమద్,ఉపాధ్యక్షులు పర్ష వెంకటరమణ,జలిగామ శ్రీకాంత్ లను సన్మానించడం జరిగింది. ప్రతి ఉపాధ్యాయులు సామాజిక బాధ్యతను కలిగి ఉండి సామాజిక సమస్యల పైన విద్యార్థులలో చైతన్యం కల్పించి సమసమాజా స్థాపనకు పాటుపడాల్సిన అవసరం ఉందన్నారు. దేశ భవిష్యత్తు తరగతి గదిలోని ఉపాధ్యాయుడు చేతుల్లోనే ఉందన్నారు.ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ గంప ప్రసాద్,ఐవిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎర్రం చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు తేనేటి విందు ఇచ్చిన పట్టణ సిఐ నరహరి

**సూర్య కామారెడ్డి టౌన్**



కామారెడ్డి పట్టణ కేంద్రంలో మిలాదున్ నబీ సందర్భంగా ముస్లిం సోదరులకు పట్టణ సీఐ నరహరి తేనేటివిందు ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో స్వయంగా పాల్గొని వారికి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ముస్లిం సోదరులు మాట్లాడుతూ గతంలో ఎన్నడూ కూడా ఏ అధికారి కూడా ఈ పండుగ సందర్భంగా ఇలాంటి తేనేటి ఇవ్వలేదని పట్టణ సీఐ ఇవ్వడం చాలా ఆనందంగా ఉందని ఇలాంటి మంచి అధికారుల వల్ల ప్రజల్లో పోలీసుల పట్ల మంచి భావన ఏర్పడుతుం దని తెలియజేశారు. ఇందులో భాగంగా ముస్లిం పెద్దలు అన్వర్ సాబ్ . మమ్మద్ ఖదీర్. ఇమ్రోజ్ లు .సిఐ ఇచ్చిన తెనేటి విందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది. మమ్మద్ అజహర్. అంజత్ .అశ్వక్. హెచ్ 5 రిపోర్టర్ అలీ. తదితరులు పాల్గొన్నారు.

## శంభాజీ నగర్ గణేష్ మండలి ఆధ్వర్యంలో అన్నపసాదం కార్యక్రమం

**సూర్య రెంజల్**



మండల కేంద్రంలోని శంబాజీ నగర్ గణేష్ మండలి ఆధ్వర్యంలో మహా అన్నప్రసాద కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. శుక్రవారం చత్రపతి శివాజీ గణేష్ మండలి నిర్వాకుల ఆధ్వర్యంలో శంబాజీ నగర్ కాలనీకి నూతనంగా నామకరణోత్సవం చేపట్టారు. అనంతరం పూజ కార్యక్రమాన్ని ఎస్సై చంద్రమోహన్ చేతుల మీదుగా ఆవిష్కరణ చేపట్టారు. శంభాజీ నగర్ కాలనీవాసులు ఏర్పాటు చేసినటువంటి అన్న ప్రసాదన్న కార్యక్రమంలో పాల్గొని భక్తులకు ప్రసాదాన్ని అందజేశారు. గత కొన్ని సంవత్సరాలుగా కాలనీ వాసుల సహకారంతో ప్రతి సంవత్సరం నిర్వహించడం జరుగుతు ందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో చత్రపతి శంభాజీ గణేష్ మండప నిర్వాహకలు, శంభాజీ నగర్ కాలనీవాసులు మహిళలు భక్తులు పాల్గొన్నారు.

## ఏఈఓ పై చర్యలు తీసుకోవాలని జెడిఏకు ఫిర్యాదు

**సూర్య రెంజల్**



రైతులకు సమాచారం ఇవ్వడం లేదంటూ ఏఈఓ పై చర్యలు తీసుకోవాలని జెడిఎ గోవిందు కు ఫిర్యాదు చేపట్టారు. రెంజల్ మండలంలోని కందకుర్తి గ్రామంలో గత నెలలో వచ్చిన వరద ఉధృతికి భారీ ఎత్తున పంటలు నష్టపోయి బాధల్లో ఉన్న రైతులకు సమాచారం ఇవ్వకుండా, జిల్లా వ్యవసాయ అధికారి గ్రామానికి వచ్చిన కూడా ఎటువంటి సమాచారం ఇవ్వడం లేదని ఏఈఓ గోపి పై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. నష్టపోయిన రైతుల వివరాలను సేకరించి పరిహారం అందేలా చూడాలని రైతులు కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు ఫురా?న్, అసర్ బేగ్, అఖిల్, సరుఫ్ ఖాన్, రిజ్వాన్, ముజీబ్ రైతులు తదితరులు ఉన్నారు.

## ప్రభాకర్ రెడ్డి మనవడి బారసాలకు హాజరైన మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యం, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రజిత వెంకటరామిరెడ్డి..!

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి మండలం లోని తిమ్మారెడ్డి గ్రామానికి చెందిన. ప్రభాకర్ రెడ్డి మనవడి బారసాల, కార్యక్రమం శుక్రవారం ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని జెయస్ ఆర్ ,ఫంక్షన్ హాల్లో ఘనంగా నిర్వహించారు ప్రభాకర్ రెడ్డి ఆహ్వానం మేరకు మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ , మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకటరామిరెడ్డి ,హాజరై ప్రభాకర్ రెడ్డి మనవడిని ఆశీర్వదించారు వారి కుటుంబ, సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు మాజీ జెడ్పిటిసి సామెల్, తిమ్మారెడ్డి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, సొసైటీ మాజీ చైర్మన్ బొండ్ల సాయిలు, సొసైటీ డైరెక్టర్ సుఖేందర్ రెడ్డి, అడవి లింగాల శ్రీనివాస్ రెడ్డి, అన్నా సాగర్ అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు .

# వినాయక నిమజ్జనోత్సవానికి ముమ్మర ఏర్పాట్లు

**సూర్య ఇందూర్**

నవరాత్రుల పాటు పూజలు అందుకున్న వినాయకుడి నిమజ్జనానికి జిల్లా యంత్రాంగం, సార్వజనిక్ గణేశ్? మండలి ప్రతినిధులు ఏర్పాట్లు చేస్తున్నారు.ఇందూరు నగరంలో ఇప్పటికే రోడ్లకు ఇరువైపులా మొరం పనులు, విద్యుత్ స్తంభాలకు లైట్లను బిగించారు.9వ రోజు కొన్ని వినాయకులు నిమజ్జనం చేయడంతో వినాయకుల బావి,మాధవనగర్ చెరువు,బోర్గాం బ్రిడ్జి వద్ద బందోబస్తుతో పాటు నగరపాలక సంస్థ సిబ్బందిని నియమించారు.

**గణపతి రథం సిద్ధం...**

ఇందూరులో శనివారం జరగబోయే గణపతి నిమజ్జనం రాష్ట్రంలోనే ప్రత్యేకంగా నిలుస్తుంది. గత 80 ఏళ్లుగా సార్వజనిక్ గణేశ్? మండలి



ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా శోభాయాత్రగా వినాయకుడిని తరలిస్తారు.ప్రధానంగా నగరంలోని దుబ్బా చౌరస్తా నుంచి 11 జతల ఎడ్లతో రథం బయలుదేరుతుంది.

**రూట్ మ్యాప్ ఇదే..**

ఇందుకోసం రథాన్ని శుక్రవారం మరమ్మతులు చేయించారు.దుబ్బ చౌరస్తా నుంచి ప్రారంభమయ్యే రథయాత్ర లలితామహల్ థియేటర్, గంజ్,గాంధీచౌక్,నెహ్రూ పార్క్,పవన్ థియేటర్, అహ్మదీబజార్,గాజుల్?పేట్?,పెద్ద బజార్,గోల్ హనుమాన్ మీదుగా వినాయక్ నగర్?లోని బావి వద్దకు చేరుకుంటుంది.

**పోలీసుల తనిఖీలు....**

రథయాత్ర కొనసాగే రూట్లలో పోలీసులు ముమ్మర తనిఖీలు చేపట్టారు.బాంబ్?స్క్వాడ్? సిబ్బంది రథాన్ని,అలాగే రథం వెళ్లే దారిలో పూర్తిగా తనిఖీలు చేపట్టారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టారు. 1300 మంది సిబ్బంది బందోబస్తులో పాల్గొంటున్నట్లు సీపీ ప్రకటించారు.

## దేశ సమాజ నిర్మాతలు ఉపాధ్యాయులే

**-ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం**

**- తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ ఛైర్మన్ బొర్ర జ్ఞానేశ్వర్**

**సూర్యకామారెడ్డి టౌన్**



కామారెడ్డి పట్టణ కేంద్రంలోని లిటిల్ స్కాలర్ హైస్కూల్లో సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని పురస్కరించుకొని తెలంగాణ ముదిరాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పున్న రాజేశ్వర్ ఆధ్వర్యంలో లిటిల్ స్కాలర్స్ హైస్కూల్లో ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమాన్ని శుక్రవారం రోజున ఏర్పాటు చేయడం జరిగింది. సర్వేపల్లి రాధాకృష్ణ భారతదేశానికి రెండవ రాష్ట్రపతిగా, మొదటి ఉప రాష్ట్రపతిగా, రాజకీయ వేత్తగా తత్వవేత్తగా ఎన్నో సేవలు అందించారు. దేశ సమాజ నిర్మాతలు ఉపాధ్యాయులే. ఉపాధ్యాయులు మీ సేవలు ఉన్నతమైనవి విద్యార్థులను తీర్చిదిద్దాలని ఆయన కోరారు. కామారెడ్డి జిల్లాలోని ఉపాధ్యాయులకు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు అందజేశారు.ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు అందుకున్న వారిలో నర్సిములు, స్వామి, శోభారాణి, జమున, అనిల్ ,సుజాత ప్రవీణ్ ,శ్రీధర్, రాజు, రవి, జ్యోతి శ్రీ, యాదగిరి, శైలజ, రేఖ, కృష్ణ ప్రసాద్, రాజయ్య ఉన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ బొర్రా జ్ఞానేశ్వర్, పున్న రాజేశ్వర్, గజ్జల బిక్షపతి, నంద రమేష్, సజ్జన రమేష్, కరాటే రమేష్, దేవుని సూర్యప్రసాద్, మహేష్ సీనియర్ జర్నలిస్టు విజయానంద్ తదితరులు పాల్గొన్నారు.

## సేవా గణపతి నిమజ్జన శోభాయాత్ర...

**సూర్య ఇందూర్**



ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సేవా గణపతి నిమజ్జన శోభాయాత్ర నేడు నిర్వహించడం జరిగింది 9 రోజుల పాటు ఘనంగా భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించి శుక్రవారం ఆధ్యాత్మిక శోభ సంతరించేలా భక్తులు నడుమ సేవా గణపతి నిమజ్జన శోభాయాత్ర పుర వీధుల్ల గుండా బాసర వరకు శోభాయాత్ర నిర్వహించి అనంతరం బాసర నదిలో శాస్త్రోక్తంగా నిమజ్జనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు మద్దుకూరి సాయిబాబు కార్యదర్శి వాలా బాలకిషన్ ఈ.సి మెంబెర్స్ మద్ది గంగాధర్, బోడ హన్మండ్లు, దర్శనం రాజు,యువకులు పాల్గొన్నారు.

## వృద్ధురాలి ఆత్మహత్య

**సూర్య మాక్లూర్**

ఆలూరు మండలం డీకంపల్లి గ్రామానికి చెందిన జీలకర్ర ముత్తెమ్మ (69) గురువారం గడ్డి మందు తాగి ఆత్మహత్య చేసుకోగా కుటుంబ సభ్యులు హుటాహుటిన జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ శుక్రవారం మరణించడం జరిగింది.ఆమె కుమారుడు పోశెట్టి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు.

## శ్రీ వాణి పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

**సూర్య నసురుల్లాబాద్.**



కామారెడ్డి జిల్లా బాన్సు వాడ నియోజ కవర్గం నసురుల్లాబాద్ మండల పరిధి లోని నెమ్లి గ్రామ శివారులో గల శ్రీ వాణి పాఠశాల లో ఉపాధ్యాయ దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహిం చారు. పాఠశాల ఆవరణ నుపూలతో అలంకరించగా ,విద్యార్థులు గురువు లకు శుభాకాంక్షలు తెలుపుతూ స్వాగతం పలికారు.కార్యక్రమానికి పాఠశాల హెడ్ మాస్టర్ రంజిత్, డైరెక్టర్ కె. గణేష్, కరస్పాండెంట్ నరసింహారెడ్డి, ఉపాధ్యాయ బృందం హాజరయ్యా రు.ఉపాధ్యా యులను పూలమాలలతో సత్కరిం చి,విద్యార్థులు గురువుల పట్ల కృతజ్ఞతాభావాన్ని వ్యక్తంచేశారు. విద్యార్థులే ఒక్కరోజు ఉపాధ్యాయులుగా ప్రత్యేకఆకర్షణగా నిలిచారు. గురువుల శైలిని అనుకరిస్తూ పాఠాలు బోధించడం ద్వారా ఆనందాన్ని పంచుకున్నారు.ఈ వినూత్న కార్యక్రమం విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపింది. సాంస్కృతిక కార్యక్రమాలు.. తరువాత జరిగిన సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థులుపాటలు,నృత్యాలు,ప్రసంగాలతో మెప్పించారు.ఉపాధ్యాయుల గొప్పతనాన్ని ప్రతిబింబించే ప్రసంగాలలో విద్యార్థులు గురువులు జీవితాల సుమార్గనిర్దేశం చేసే శిల్పులు అని పేర్కొన్నారు. తల్లిదండ్రుల సహకారం.. వేడుక విజయవంతం కావడంలో తల్లిదండ్రుల సహకారం కూడా విశేష మైంది.కార్యక్రమం అనంత రం పాఠశాల నిర్వహణ కమిటీ సభ్యులు ఉపాధ్యా యులు,విద్యార్థులు,తల్లిదండ్రులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని రామేశ్వర్ పల్లి గ్రామంలో భారతీయ జనతా పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. దేశ చరిత్రలో మొట్టమొదటి సారిగా 400 రకాల నిత్యవసర సరుకులపై జిఎస్టి తగ్గించడం వల్ల దేశం లోని నిరుపేదలకు ఎంతో ఉపయోగ పడుతుందని, కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల మండల బిజెపి పార్టీ పక్షాన ప్రధాని మోడీకి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి గ్రామ శాఖ అధ్యక్షుడు సింగిరెడ్డి విలాస్ రెడ్డి,జిల్లా కార్యవర్గ సభ్యులు రెడ్డిగారి రమేష్ రెడ్డి,జిల్లా కిసాన్ మోర్చా కోశాధికారి సందుగారి సుధాకర్ రెడ్డి,మండల ఉపాధ్యక్షుడు నాగర్తి నరేందర్ రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి పొన్నాల రంజిత్ కుమార్, మండల కార్యదర్శి బల్ల బాలింగం, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు సందుగారి జైపాల్ రెడ్డి,ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి కూడిక్యాల ఏక నాథ్, సీనియర్ నాయకులు నాగర్తి రాజిరెడ్డి ఆలకొండ రవీందర్ రెడ్డి, పనాస నర్సింలు, తక్కల రాజేందర్ రెడ్డి,నల్ల మైపాల్ రెడ్డి కార్యకర్తలు పాల్గొన్నారు

## ఓం గణేష్ బంపర్ డ్రా విజేత ప్రసాద్ గౌడ్

**సూర్యలింగంపేట్**




లింగంపేట్ ఓం గణేష్ మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన లక్కీ డ్రా లో పోతగోని అరవింద్ గౌడ్ విజేతగా ప్రకటించినట్లు లింగంపేట్ ఓం గణేష్ మండలి నిర్వాహకులు తెలిపారు.శుక్రవారం మధ్యాహ్నం రెండు గంటలకు ఓం గణేష్ మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన బంపర్ డ్రాను స్థానిక ఎస్సై దీపక్ కుమార్ చేతుల మీదుగా డ్రా తీయడం జరిగిందన్నారు.ఈ డ్రాలో లింగంపేట్ గ్రామానికి చెందిన అరవింద్ గౌడ్ విజేతగా నిలిచారన్నారు. ఈ బంపర్ డ్రాలో 5 కిలో లడ్డు, ఒక ఎలక్ట్రిక్ స్కూటర్ ను ప్రకటించడం జరిగిందని ఓం గణేష్ మండలి నిర్వాహకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గోకుల్ సాయిరాం యాదవ్,యూత్ సభ్యులు ఉన్నారు.

## మహమ్మద్ ప్రవక్త దినోత్సవం ఘనంగా..

**సూర్య బాన్సువాడ**



మిలాద్ ఉన్ నబీ(స) సందర్భంగా సంగమేశ్వర్ కాలనీలోని మస్జిద్ బిలాల్లో మహమ్మద్ ప్రవక్త దినోత్సవం శనివారం ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహిం చారు .జుమ్మా నమాజ్ అనంతరం భోజన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు మొహమ్మద్ గౌస్ పాల్గొని ముస్లిం సోదరులతో కలిసి భోజనంచేశారు.మిలాద్ ఉన్ నబీ సందర్భంగా ప్రపంచం తటా ముస్లింలు మహమ్మద్ ప్రవక్త జన్మదినాన్ని గుర్తు చేసుకుంటూ ప్రత్యేక ప్రార్థనలు,సేవా కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఈ పండుగ ఐక్యత, సోదరభావం, శాంతి, ప్రేమ వంటి విలువలను ప్రతిబింబిస్తుంది. ఈ సందర్భంగా మొహమ్మద్ గౌస్ మాట్లాడుతూ, మిలాద్ ఉన్ నబీ పండుగ మనిషి మనిషికి సహాయపడే గుణాన్ని, మానవతా విలువలను గుర్తు చేస్తుంది. అందరూ కలసి మతసామరస్యంతో జీవించాలి అని పేర్కొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీవారి కళ్యాణ మహోత్సవం

**సూర్య బీర్కూర్**



బీర్కూర్ మండలం తిమ్మాపూర్ తెలంగాణ తిరుమల దేవస్థానం లో శుక్రవారం శ్రీవారి కళ్యాణ మహోత్సవం ఘనంగా జరిగింది. మాజీ జడ్పీటీసీ సభ్యుడు ద్రోణవల్లి సతీష్ తన కుటుంబ సభ్యులతో కలిసి ఈ మహోత్సవాన్ని కనులపండువగానిర్వహించారు.వేద మంత్రోచ్చారణల మధ్య శ్రీ లక్ష్మీదేవి, గోదాదేవి సమేతంగా శ్రీవారికి మహోత్సవ కట్టుబాట్లతో కళ్యాణం జరిపించారు. అర్చకుల ఆధ్వర్యంలో ప్రత్యేకపూజలు,అభిషేకాలు,అర్చనలునిర్వహించగా,భక్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు.వివిధ గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామి వారి కళ్యాణాన్ని తిలకించి ఆధ్యాత్మిక ఆనందాన్ని పొందారు. మహోత్సవం అనంతరం మహా అన్నదానం నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు నాగేశ్వరరావు,అప్పారావు,నర్సరాజు,మేనేజర్ విట్టల్, అర్చకులు నందకిషోర్,అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

## కల్తీ ఐస్ క్రీమ్ అమ్మిన ఒకరిపై కేసు నమోదు

**సూర్య- నవీపేట్**



మండలంలో కల్తీ ఐస్ క్రీమ్ అమ్మిన ఒకరిపై కేసునమోదు చేసి ఆహార భద్రత అధికారులకు సమాచారం అందించినట్లు శుక్రవారం స్థానిక ఎస్సై తిరుపతి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం. మండల కేంద్రంలో గల దర్యాపూర్ తాండలో ఎడపల్లి మండలానికి చెందిన చాంద్ పాషా ట్రాలీ ఆటోలో వచ్చి చీమలు, బూజు పట్టి కలుషితమైన ఐస్ క్రీమ్ లను అమ్ముతున్నాడని గురువారం రాత్రి తాండకు చెందిన అంబర్ సింగ్ ఫిర్యాదు మేరకు విచారణ జరిపి కేసు నమోదు చేసి ఆహార భద్రత అధికారులకు సమాచారం అందించామని ఆయన తెలిపారు.

## జీపీ నిర్మాణానికి భూమి పూజ

**సూర్య మాక్లూర్**



మండలంలోని కొత్తపల్లి గ్రామంలో నూతన జీపీ కార్యాలయ నిర్మాణానికి శుక్రవారం గ్రామస్తులు భూమి పూజ నిర్వహించారు.జీపీ నూతన భవన నిర్మాణానికి 2023 సంవత్సరంలో 23 లక్షల నిధులు మంజూరు అయ్యాయని గ్రామస్తులు తెలిపారు.అప్పుడు నిర్మాణానికి కాంట్రాక్టర్ లేనందున భావన నిర్మాణం చేపట్టలేదు.భావన నిర్మాణ పనులను నాణ్యతతో చేపట్టాలని నూతన కాంట్రాక్టరుకు సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ దామోదర్,మాజీ ఉపసర్పంచ్ నరేష్,గ్రామస్తులు భరత్,విఠల్,రామకృష్ణ, మురళి,సాయిబాబు,హన్మండ్లు,బాబి,సుధాకర్,దత్తు,గాంధీ,తదితరులు పాల్గొన్నారు.

# దళిత రత్న అవార్డుతో సత్కరించబడిన జర్నలిస్టు టీ. హరికృష్ణ

**- మాల మాదిగల హక్కుల కోసం కలం వీరుడి పోరాటానికి గౌరవప్రద గుర్తింపు**

**సూర్య ఇందూర్**



సికింద్రాబాద్‌లో ఘనంగా నిర్వహించిన TMRPS రాష్ట్ర ముఖ్య కార్యకర్తల సమావేశంలో పత్రికారంగంలో నిరంతరం దళిత సమాజం కోసం పోరాడుతున్న కలం వీరుడు టీ. హరికృష్ణను మహనీయుల ఉత్సవాల కమిటీ చైర్మన్ ఇటుక రాజు మాదిగ చేతుల మీదుగా దళిత రత్న అవార్డుతో సత్కరించారు. ఈ సందర్భంగా ఇటుక రాజు మాదిగ మాట్లాడుతూ, "దళిత సమాజం, ముఖ్యంగా మాల-మాదిగలు ఎదుర్కొంటున్న అన్యాయం, అణచివేతపై హరికృష్ణ గళమెత్తి, ను ఆయుధంగా మార్చుకుని ఎప్పటికప్పుడు సమాజానికి అండగా నిలుస్తున్నారు. ముఖ్యంగా మున్సిపల్ పారిశుద్ధ కార్మికుల సమస్యలను వెలుగులోకి తీసుకువస్తూ, వారి బాగోగుల కోసం అధికారుల దృష్టిని ఆకర్షించడం, పరిష్కారం సాధించే వరకు పోరాడడం ఆయన ప్రత్యేకత" అని ప్రశంసించారు. అలాగే, హరికృష్ణ తన జర్నలిజం ద్వారా దళిత సమాజానికి గొంతుకగా నిలిచి, వారిలో నమ్మకాన్ని పెంపొందించే కృషి చేస్తున్నారని, ఈ అవార్డు ఆయన నిరంతర సేవలకు గౌరవప్రదమైన గుర్తింపుగా నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడంలో సహకరించిన జిల్లా కమిటీ అధ్యక్షులు మల్లని శివ మాదిగకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. దళిత రత్న అవార్డు టీ. హరికృష్ణకు లభించడం ద్వారా, సమాజానికి అండగా నిలిచే పత్రికారంగం ప్రాధాన్యత మరింత బలంగా ప్రతిఫలించిందని సమావేశంలో పలువురు నాయకులు అభిప్రాయపడ్డారు.

## 15 అడుగుల మట్టి గణేషుడికి ప్రత్యేక పూజలో

**- కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కురుమ సాయిబాబా**

**- హిందూ యువసేన ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ, భజనలు..!**

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా. హిందూ యువసేన ఆధ్వర్యంలో 15 అడుగుల ఎత్తైన భారీ మట్టి గణపతి విగ్రహాన్ని ప్రతిష్ఠించడం ఈ ఉత్సవాలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. జిల్లాలోనే అత్యంత ఎత్తైన మట్టి వినాయకుడిగా గుర్తింపు పొందిన ఈ విగ్రహం, పర్యావరణ సంరక్షణకు చిహ్నంగా నిలుస్తోంది. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ బదులుగా, పర్యావరణ హితమైన మట్టితో ఈ విగ్రహాన్ని రూపొందించినట్లు హిందూ యువసేన నిర్వాహకులు తెలిపారు. ఈ భారీ గణనాథుడు స్థానిక భక్తులను విశేషంగా ఆకర్షిస్తూ, అందరి దృష్టిని ఆకట్టుకుంటున్నాడు. వినాయక చవితి సందర్భంగా, వేద పండితుల సమక్షంలో ఈ విగ్రహానికి ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించబడుతు న్నాయి. శుక్రవారం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కురుమ సాయిబాబా హిందూ యువసేన గణేశుని వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం లో పాల్గొన్నారు హిందూ యువసేన నిర్వాహకులతో మట్టి గణనాధుని ప్రతిష్టించినందుకు హిందూ యువసేనను అభినందించారు పర్యావరణ పరిరక్షణకు తోడ్పడుతున్నందుకు ధన్యవాదాలు అని తెలియజేశారు అనంతరం హిందూ యువసేన నిర్వాహకులు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కురుమ సాయిబాబాను శాలువాతో సన్మానించారు. ఈ 15 అడుగుల మట్టి గణనాథుని చూడడా నికి , వందలాది మంది భక్తులు రోజు వస్తూ పూజలు నిర్వహిస్తు విఘ్నేశ్వరుడి తీర్థప్రసాదాలు స్వీకరిస్తురు శుక్ర వారం రోజు హనుమాన్ చాలీసా పారాయణం, భజన భక్త కళాకారులచే భజనలు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో హిందూ యువ సేన సభ్యులు, వివిధ పార్టీల రాజకీయ నాయకులు, పట్టణ ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

## ఇసుక మేటలు పెట్టిన రైతుల పొలాలను డెవలప్మెంట్ చేయాలి

**-గ్రామీణ అభివృద్ధి అధికారి సురేందర్**

**సూర్య,లింగంపేట్**



మొన్న కురిసిన భారీ వర్షాలకు ఇసుక మేటలు పెట్టిన రైతుల పొలాల్లో ఇసుక మేటలు తొలగించాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సురేందర్ ఉపాధి హామీ అధికారులకు సూచించారు. శుక్రవారం లింగంపేట్ మండలంలోని బూరుగిద్ద,గాంధీనగర్ గ్రామాల్లో రైతుల పొలాల్లో ఇసుక మేటలు పెట్టిన పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇసు కమేటలు పెట్టి రైతుల పంట పొలాలు దెబ్బతిన్నాయని పేర్కొన్నారు. ఉపాధి హామీలో భాగంగా రైతు పొలాలను డెవలప్మెంట్ చేసి ఇవ్వాలని వారికి తెలిపారు. ఇసుక మేటలు తీసివేసి కొట్టుకుపోయిన ఓడ్లను పోసి ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రెడ్డి,ఎంపీడీవో నరేష్,మండల వ్యవసాయ అధికారి అనిల్ కుమార్,ఏపీఓ నరేందర్,ఈసీ ముస్తాల పెద్ది రాజు, ఏఈఓ రాకేష్,టెక్నికల్ అసిస్టెంట్లు అమరేందర్ రెడ్డి,గణేష్,ప్రసాద్,వినోద్,సాయన్న,రైతులు ఉన్నారు.

## బిఆర్ఎస్‌లోకి నార్ల రత్నకుమార్

**సూర్య బాన్సువాడ రూరల్**



బాన్సువాడ పట్టణానికి చెందిన సీనియర్ నేత, ఆర్యవైశ్య కమ్యూనిటీ నాయకుడు నార్ల రత్నకుమార్ బిఆర్ఎస్ పార్టీలో చేరారు. హైదరాబాదులో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో బిఆర్ఎస్ కండువా కప్పుకుని అధికారికంగా పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. గతంలో రత్నకుమార్ బాన్సువాడ సర్పంచ్‌గా,జడ్పిటిసి సభ్యుడిగా ప్రజా సేవలు అందించారు. స్థానిక రాజకీయాల్లో తనదైన ముద్ర వేసుకున్న ఆయన, సామాజిక వర్గంలోనూ విశేషమైన గుర్తింపు సంపాదించా రు. ఆర్యవైశ్య సంఘంలో జిల్లా,రాష్ట్ర స్థాయిలో కీలక బాధ్యతలు చేపట్టి సమాజ అభివృద్ధికోసం కృషిచేశారు. రత్నకుమార్ బిఆర్ఎస్‌లో చేరడం బాన్సువాడ పట్టణ రాజకీయాల్లో ఆసక్తికర చర్చనీ యాంశమైంది. స్థానిక రాజకీయ సమీకరణాలపై ఈ పరిణామం ప్రభావం చూపే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. పార్టీ నాయకత్వం ఆయన అనుభవం, సామాజిక వర్గంలో ఉన్న బలాన్ని ఉపయోగించుకుని భవిష్యత్తులో ముఖ్యమైనబాధ్యతలు అప్పగించే అవకాశాలు ఉన్నాయి. రత్నకుమార్ చేరికతో బిఆర్ఎస్‌కు ఆర్యవైశ్య కమ్యూనిటీలో బలం పెరిగిందని పార్టీవర్గాలు వ్యాఖ్యానిస్తున్నాయి

## టీపీసీసీ ఆధ్వర్యంలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

**సూర్య కామారెడ్డి టౌన్**



కామారెడ్డి జిల్లా కేంద్రంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. డాక్టర్ సర్వేపల్లి రాధకృష్ణన్ జయంతి సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు కామారెడ్డి పట్టణం పరిధిలో 25 మంది ఉపాధ్యాయులను శాలువ, మెమంటో లతో సత్కరించారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో, సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో గొప్పదని టీ పీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఉన్నతమైందని పేర్కొన్నారు. దేశానికి మంచి పౌరులను అందించేది కేవలం ఉపాధ్యాయుడేనని తెలిపారుఈ కార్యక్రమంలో కామారెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ గడ్డం ఇందుప్రియా, రామారెడ్డి ఎంఈఓ ఆనంద్ రావ్, పిఆర్టీయూ అసోసియేటెడ్ ప్రసిడెంట్ గోవర్ధన్, సీనియర్ ప్రధానోపాధ్యాయులు గంగాకిషన్, మాజీ కౌన్సిలర్లు జూలూరు సుధాకర్, చాట్ల వంశీ కృష్ణ, పంపరి శ్రీనివాస్, పిడుగు మమత సాయిబాబ, తాటి ప్రసాద్, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు గంగా కిషన్, జంగం శ్రీశైలం, రాములు, మల్లేష్, మార బాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేడు జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో ఉచిత దివ్యాంగ వైకల్య నిర్ధారణ శిబిరం..!

**-ఎంఈఓ లింగాపురం రాజులు**

**సూర్య ఎల్లారెడ్డి**



అలింకో వారి సౌజన్యంతో జిల్లా కలెక్టర్, విద్యాశాఖ ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లాలోని ఎల్లారెడ్డి కేంద్రం లోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులకు ఉచిత దివ్యాంగ వైకల్య నిర్ధారణ శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఎంఈఓ లింగాపురం రాజులు శుక్రవారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు ఆయన మాట్లాడుతూ ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని (ఎల్లారెడ్డి, నాగిరెడ్డి పేట్, లింగంపేట్, నిజాంసాగర్, మహమ్మద్ నగర్ ) ఆయా మండలాల్లో చదువుతున్న విద్యార్థిని విద్యార్థుల కోసం ఉచిత దివ్యాంగ అంగవైకల్యం నిర్ధారణ శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నారని ఆయా పాఠశాలల్లో చదువుతున్న 1 నుండి 18 సంత్సరాలు గల దివ్యాంగ, విద్యార్థిని విద్యార్థులు ఇట్టి ఉచిత నిర్ధారణ శిబిరానికి వినియోగించుకోవాలని సూచించారు. ఉదయం 9 గంటల 30 నిమిషాలకు నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు శిబిరం కొనసాగుతుందని ఈ శిబిరానికి వచ్చేటప్పుడు తీసుకరావల్సిన ధ్రువపత్రాల జిరాక్స్ కాపీలు, రెండు పాస్పోర్ట్ గల ఫోటోలు, సదరం సర్టిఫికెట్, యు డి డి కార్డు , రేషన్ కార్డు, ఆదాయ ధ్రువ పత్రము, ఆధార్ కార్డు తీసుకుని రావాలని తెలియజేశారు, వైకల్యం ఉన్న విద్యార్థిని విద్యార్థులను గుర్తించి వారికి హియరింగ్ మిషన్లు, కాలిపర్స్, ట్రై సైకిల్లు, విల్ చైర్లు మొదలగు పరికరాలను అందజేస్తారని తెలిపారు.

## గ్రామ పరిపాలన కొరకు వీఆర్వో వీఆర్ఏలు మళ్లీ పట్టాలెక్కన గ్రామాల అభివృద్ధి

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



హైదరాబాదులోని హైటెక్స్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నియామక ఉత్తర్వులను పొందేందుకు జిల్లాలో గ్రామ పాలనాధికారులుగా ఎంపికైన వారిని శుక్రవారం జిల్లా కేంద్రం నుంచి హైదరాబాద్‌కు 7 ప్రత్యేక బస్సుల ద్వారా రెవెన్యూ అధికారులు తీసుకు వెళ్లారు. ఆ బస్సులను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ కలెక్టర్ కార్యాలయం నుండి పచ్చ జెండా ఊపి ప్రారంభి ంచారు. గతంలో రెవెన్యూ డిపార్ట్మెంట్లో విఆర్వోలుగా మరియు విఆర్ఏ లుగా పనిచేసి ప్రస్తుతం ఇతర డిపార్ట్మెంట్లలో పనిచేస్తున్న వారికి ప్రభుత్వం తిరిగి రెవెన్యూ డిపార్ట్మెంట్ లోకి గ్రామ పాలన అధికారులుగా నియమించడానికి పరీక్ష నిర్వహించింది. ఆ పరీక్షలో ఉత్తీర్ణులైన వారిని కామారెడ్డి జిల్లాకు 363 మందిని ప్రభుత్వం కేటాయించింది. వారికోసం ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసి 335 మందికి హైదరాబాదుకు తరలిం చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ శాఖలలో పనిచేస్తూ మళ్లీ మాతృశాఖ అయిన రెవెన్యూ శాఖలో నియామకం పొందుతున్నందుకు అభినందించి రెవెన్యూ శాఖకు ఉత్తమ సేవలందించి మంచి గుర్తింపు పొందాలని సూచించారు. ఈ బస్సులలో ఎల్లారెడ్డి ఆర్డీవో పార్థ సింహారెడ్డి, కలెక్టరేట్ ఏవో సఇద్ మసూద్ తదితరులు వెళ్లారు.

## రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుంది ఎమ్మెల్యే

**సూర్య నిజాంసాగర్**



భారీ వర్షాల కారణంగా పంట నష్టపోయిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతా రావు అన్నారు. శుక్రవారం మద్నూర్ మండలం లోని గోజేగావ్ గ్రామంలో ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు పర్యటించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న పంట పొలాలను ఆయన పరిశీలించారు. పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని, నష్ట పరిహారం అందించి ఆదుకుంటామని ఆయన రైతులకు భరోసా ఇచ్చారు. నియోజకవర్గ ప్రజలకు తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు నాయకులు, అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# విశ్వహిందూ పరిషత్, గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నిమజ్జన శోభాయాత్ర ప్రారంభం.......

- సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక నిఘా
- రూట్‌మ్యాప్ సిద్ధం.. భారీగా పోలీసు బందోబస్తు
- కంట్రోల్ రూం ఏర్పాటు.. డయల్ 100కు ఫోన్ చేయాలి
- అగ్నిమాపక, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో క్యాంపులు
- నిమజ్జనానికి క్రేన్‌ల ఏర్పాటు
- గణేష్ శోభాయాత్ర రూట్ మ్యాప్‌ను విడుదల చేసిన పోలీసు, ఆర్అండ్‌బీ శాఖలు
- అడ్లూర్ ఎల్లారెడ్డి పెద్ద చెరువులో నిమజ్జనానికి ఏర్పాట్లు
- నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ పోలీసు అధికారులు



**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిది ౼**

కామారెడ్డి జిల్లా కేంద్రంలో గణేష్ నిమజ్జన శోభాయాత్రకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. గణేష్ నిమజ్జన శోభాయాత్ర రూట్ మ్యాప్‌ను పోలీసు శాఖ, ఆర్అండ్‌బీ శాఖల అధికారులు శుక్రవారం విడుదల చేశారు. కామారెడ్డి పాత బస్టాండ్‌లోని సిరిసిల్లా రోడ్డులో యువజన సమాఖ్య గణపతి నుంచి శోభాయాత్ర ప్రారంభం కానుంది. గత పది రోజులుగా భక్తులతో పూజలందుకున్న గణనాథుడు నిమజ్జనానికి తరలివెళ్లనున్నారు. శుక్రవారం రాత్రి కామారెడ్డిలో గణేష్ నిమజ్జన శోభాయాత్ర ప్రారంభం కానుంది. ఈ శోభాయాత్రను , కలెక్టర్‌ఆశీష్ సంఘ్వాన్, జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ఫోటోలు కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు. సిరిసిల్లారోడ్డు నుంచి స్టేషన్‌రోడ్డు, సుభాష్‌రోడ్డు, గోపాలస్వామి రోడ్ మీదుగా పెద్దబజార్, నిజాంసాగర్ చౌరస్తా, కొత్త బస్టాండ్ రోడ్ మీదుగా టేక్రియాల్ సమీపంలోని అడ్లూర్ ఎల్లారెడ్డి పెద్ద చెరువులో శనివారం గణేష్ నిమజ్జనాలు జరుగనున్నాయి. గణేష్ శోభాయాత్రను తిలకించేందుకు కామారెడ్డి జిల్లా కేంద్ర ప్రజలే కాకుండా చుట్టు పక్కల గ్రామాలు, మండలాల నుంచి పెద్దఎత్తున భక్తులు రానున్నారు. యువజన సమాఖ్య, పద్మశాలి సంఘం, బీడీఎస్ఎస్, బీసీసీ, హిందూ వాదన్‌లలో భారీ గణనాథులు కొలువుదీరి ఉన్నాయి. జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ఆధ్వర్యంలో గణేష్ నిమజ్జన శోభాయాత్రకు భారీ పోలీసు బందోబస్తును ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. అంతర్గత రోడ్లు, ప్రధాన రహదారులు, వివిధ కాలనీల్లో ఉన్న అన్ని సీసీ కెమెరాలను పోలీసు స్టేషన్‌కు, పోలీసు కంట్రోల్ రూంకు అనుసంధానించి శోభాయాత్రను



పర్యవేక్షించే విధంగా పోలీసు అధికారులు చర్యలు చేపట్టారు. విశ్వహిందూ పరిషత్, గణేష్ ఉత్సవ సమితి ప్రతినిధులు పాత బస్టాండ్‌లోని ఇందిరాచౌక్ వద్ద గణేష్ శోభాయాత్రకు స్వాగతం పలికేందుకు ఏర్పాట్లు చేశారు. శనివారం ఉదయం నుంచి రాత్రి వరకు టేక్రియల్ సమీపంలోని అడ్లూర్ ఎల్లారెడ్డి చెరువులో గణేష్ నిమజ్జన కార్యక్రమం కొనసాగనుంది. చెరువు వద్ద ఫ్లడ్ లైట్లు ఏర్పాటు చేయడంతో పాటు భారీకేడ్లను ఏర్పాటు చేసి క్రేన్‌ల సహాయంతో చెరువులో నిమజ్జనం చేసేందుకు మున్సిపల్ శాఖ అధికారులు ఆర్అండ్‌బీ, ఇరిగేషన్, పోలీసుశాఖ ఆధ్వర్యంలో ఏర్పాట్లు పూర్తి చేశారు. భద్రత పరమైన అంశాలలో ఎక్కడ ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా పోలీసుఅధికారి పర్యవేక్షణలో బందోబస్తు విధులు నిర్వహించనున్నారు. ఇక వీరితో పాటు స్పెషల్ పార్టీ పోలీసులు, ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు బందోబస్తులో సేవలు అందించనున్నారు.

నిమజ్జనానికి పోలీసుల సూచనలు

కామారెడ్డి జిల్లా కేంద్రంలో ప్రారంభం కానున్న గణేష్ శోభాయాత్ర, నిమజ్జన కార్యక్రమాలను ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకునే విధంగా వినాయక మండపాల నిర్వాహకులు కృషి చేయాలని ఎస్పీ రాజేష్ చంద్ర కోరారు. గణేష్ మండపాల నిర్వాహకులు కింది సూచనలను పాటించాలని కోరారు.

- కామారెడ్డి జిల్లా ప్రజలు శాంతియుత వాతావరణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో నిమజ్జన శోభాయాత్రను నిర్వహించాలి.
- వినాయక మండపాల నిర్వాహకులు వినాయక విగ్రహాలను తీసుకెళ్లేందుకు కండీషన్‌లో ఉన్న వాహనాలను మాత్రమే శోభాయాత్రకు వినియోగించాలని కోరారు. మండే పదార్థాలు అనగా పెట్రోల్, డీజిల్‌ను పెట్టరాదు. ఆధ్యాత్మిక వాతావరణం తలపించే శోభాయాత్ర జరగాలని ఎవరు కూడా మద్యం తాగి పాల్గొనద్దు.
- నిమజ్జనం జరుగు మార్గాన్ని వివిధ శాఖల వారీగా పరిశీలించి తగు చర్యలు తీసుకున్నాం.
- వాహనంలో అనుమానాస్పద వ్యక్తులు, చిన్నారులను నిమజ్జన ప్రాంతాలకు తీసుకురాకూడదు. ఎటువంటి అభ్యంతరకరమైన వస్తువులను వాహనంలోకి తీసుకురావద్దు.- కరెంట్ వైర్లు వాహనానికి కానీ, విగ్రహానికి కానీ తగలకుండా జాగ్రత్త పడాలి.
- నిమజ్జనం ప్రాంతంలో గజ ఈతగాళ్లను ఏర్పాటు చేశాం.
- మండపాల నిర్వాహకులు వారికి కేటాయించిన నెంబర్ల ప్రకారం శోభాయాత్రలో పాల్గొనాలి.
- ప్రశాంతంగా నిమజ్జన కార్యక్రమాన్ని పూర్తి చేయాలి.
- ఎలాంటి విషయమైన వెంటనే అక్కడే ఉన్న పోలీసు లేదా సంబంధిత శాఖ అధికారులకు తెలియపరచాలి. లేదా పోలీసు కంట్రోల్ రూం నెంబర్‌కు ఫోన్ చేసి తెలియపరచాలి











## LIC...కీ,.... ఏజెంట్లే మూల స్తంభాలు

**సూర్య కామారెడ్డి టౌన్**

భారతీయ జీవితబీమా సంస్థ ప్రగతికి దేశంలోని దాదాపు 15 లక్షల మంది ఏజెంట్లు మూల స్తంభాలుగా ఉన్నారని, వారి సంక్షేమం కోసం వివిధ పథ కాలు అమలు చేస్తున్నట్టు ఎన్ఐఐసీ కామారెడ్డి శాఖ మేనేజర్ ఎస్.కృష్ణమో హన్ అన్నారు. ఎల్ఐసీ బీమా వారోత్సవాల ముగింపు సమావేశంలో 35 ఏళ్లుగా సేవలు అందిస్తున్న సీనియర్ ఏజెంట్ కాసర్ల శంకర్ ను ఘనంగా సన్మానించారు. వారోత్సవాల సందర్భంగా వివిధ అంశాలపై నిర్వహించిన పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. బీమా సఖి మహిళ ఏజెం ట్ల నియామకం ద్వారా వారికి ఉపాధికి ప్రతినెల ప్రోత్సాహకంగా మూడేళ్ల పాటు ఉపకారవేతనం అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో పరిపాలనాధికా రి శ్రీనివాస్ రావు, అభివృద్ధి అధికారులు, సిబ్బంది, ఏజెంట్లు, లియాఫీ నాయకులు ఎల్.కిషోర్ చంద్ , కే. నారాయణ రావు, ప్రదీప్ జైన్, టి.మోహన్, రాజారెడ్డి, బాలకిషన్ , భగవంత్ రెడ్డి, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఉత్తమ పురస్కారాల్లో నిజామాబాద్ వాసులు ఎంపిక

**సూర్య మోపాల్**

రాష్ట్ర ప్రభుత్వం ఏటా సెప్టెంబర్ 5న ఉపాధ్యాయులకు ఇచ్చే పురస్కారా లకు నిజామాబాద్ జిల్లా నుంచి ఇద్దరు ఎంపికయ్యారు. బోర్గం (పీ) జెడ్పీఎచ్ఎస్ ప్రాఫనోపాధ్యాయుడు చిన్నోళ్ల శంకర్, కంజర జెడ్పీఎచ్ఎస్ నుంచి గణితం ఉపాద్యాయుడు రఘువపురం గోపాలకృష్ణ ప్రభుత్వం ప్రకటించింది. బోర్గం (పీ) జెడ్పీఎచ్ఎస్ ప్రధానోపాధ్యాయుడు చిన్నోళ్ల శంకర్ క్రమశిక్షణ, నిజాయితీ నిబద్ధతకు మారు పేరుగా నిలిచారు. నిజామాబాద్ జిల్లా నంది పేట్ మండలం, మహంతం స్వా స్థలం కాగా రామన్నపేట, పెర్కిట్, ఎర్గట్ల, ఏడపల్లి, హెూన్నాజి పేట్ జెడ్పీఎచ్ఎస్ లో పనిచేసారు. పురస్కారానికి ఎంపికవ్వడం పై హర్షం వ్యక్తం చేసారు. కంజర జెడ్పీఎచ్ఎస్ గణిత ఉపాధ్యాయుడు రాఘవపురం గోపాల కృష్ణ కళా అదారిత విద్యను పొత్సహించారు. భోదన్ కు చెందిన ఆయన తుర్క పల్లి, గాలిపూర్, దర్పల్లి, ఎల్లారెడ్డిపల్లి, మల్కాపూర్ (ఎం) పాఠశాలల్లో పనిచేసారు.

## సమైక్య హ్యూమన్ రైట్స్ జిల్లా చైర్మన్ గా పిట్ల రాజశేఖర్ నియామకం

**సూర్య- బిక్కనూర్**

మండలంలోని లక్ష్మీదేవినిపల్లి గ్రామానికి చెందిన పిట్ల రాజశేఖర్ ను జిల్లా సమైక్య హ్యూమన్ రైట్స్ కమిషన్ చైర్మన్ గా నియమిం చారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయనకు నియామక పత్రాన్ని జాతీయ చైర్మన్ అందజేశారు. అనంతరం రాజశేఖర్ మాట్లాడుతూ మానవ హక్కుల పరిరక్షణకు తన వంతు కృషి చేస్తానని ఆయన చెప్పారు

## ఘనంగా సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి వేడుకలు

**సూర్య బిక్కనూర్**

మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశా ల ఆవరణలో శుక్రవారం టీజీవీపి ఆధ్వర్యంలో సర్వేపల్లి రాధాకృష్ణన్ 137 వ జయం తి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భం గా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంత రం ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో టీజీవీపి మండల అధ్యక్షుడు దేవుని భరత్ రాజ్, ఉపాధ్యక్షుడు విజయ్, సభ్యులు నితిన్, సాయి తదితరులు పాల్గొన్నారు

## నేడు అనంత పద్మనాభ స్వామి ఆలయంలో చతుర్దశి వేడుకలు

**సూర్య- బిక్కనూర్**

మండల కేంద్రంలోని అతి ప్రాచీన పుణ్యక్షేత్రం శ్రీఅనంత పద్మనాభ స్వామి ఆలయంలో నేడు శనివారం చతుర్దశి వేడుకలను నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యుడు గౌరీ శంకర్ తెలిపారు. చతుర్దశి వేడుకల్లో భాగంగా ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు, ఆలయ ప్రాంగణంలో వత్తులు ముట్టించుకునే కార్యక్రమం నిర్వహించడం జరుగు తుందని, ఆలయానికి జిల్లా నుండే కాకుండా వివిధ జిల్లాల నుండి భక్తులు తరలి వస్తారని, వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అల్పాహారంతో పాటు, అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి చతుర్దశి వేడుకలను విజయవంతం చేయాలని ఆయన కోరారు

## మండలంలో కొనసాగుతున్న వైద్య శిబిరాలు

**సూర్య- బిక్కనూర్**

ఇటీవల మండలంలో కురిసిన భారీ వర్షాల వల్ల సీజనల్ వ్యాధుల వ్యాప్తి చెందకుండా ముందు జాగ్ర త్త చర్యగా మండల వైద్యాధికారి హేమీమా ఆదేశాల మేరకు మండ లంలోని అన్ని గ్రామాలలో ప్రత్యేక వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం మండలంలోని అన్ని గ్రామాలలో వైద్య శిబి రాలు ఏర్పాటు చేసి డెంగ్యూ, మలేరియా వ్యాధులు ప్రబలకుండా ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరం ఉన్నవారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. అలాగే వ్యాధులు ప్రబలకుండా పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తీర్ణ అధికారి వెంకటరమణ, ఏఎన్ఎంలు హేమలత, మాధవి, మంజుల, యశోద,శ్యామల ఆయా గ్రామాల ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

## రామన్నపేటలో ఉపాధ్యాయ దినోత్సవం

**సూర్య వేల్పూర్**

రామన్నపేట గ్రామంలో ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఉపా ధ్యాయ దినోత్సవం సందర్భంగా దేశానికి మొట్టమొదటి ఉపాధ్యాయు రాలు గా ఎంతోమందిని విద్యావంతులుగా చేసిన సావిత్రమ్మ చిత్రపటానికి పూలమాల లేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో గ్రామ ఏ వై ఎస్ ప్రధాన కార్యదర్శి డి బాబురావు, సలహాదారులు నవీన్ చింటూ పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహం చూపుడు వేలు ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి

**సూర్య బాన్సువాడ రూరల్**

బాన్సువాడ మండలం ఇబ్రహీంపేట్ గ్రామంలో గుర్తుతెలియని దుండగులు గురువారం రాత్రి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం చూపుడు వేలిని ధ్వంసం చేశారు. ఈ ఘటనపై గ్రామ మాల మహానాడు కమిటీ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. బాన్సువాడ డివిజన్ ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం నాయ కులకుసమాచారం అందజేశారు.బాన్సువాడ ఆర్ఎంబి గెస్ట్ హౌస్‌లో సమావేశ మై సంఘ నాయకులు ఈ విషయంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.సిఐ అశోక్ కు వినతిపత్రం అందజేసి, విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను గుర్తించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అనంతరం డిఎస్పీని కూడా కలిసి ఇలాంటి సంఘట నలు పునరా వృతం కాకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. బాన్సువాడ మండలం లో ఇప్పటివరకు ఇలాంటి సంఘటన జరగలేదనీ, చాలా దురదృష్టకరం మన్నారు .